తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, నవంబర్ 8, 2025 | సంపుటి-1 సంచిక-326 పేజీలు-11
The Largest Readers Local Digital Daily

## పారిశుద్ధ్య సమస్యపై
# కలెక్టర్ ఆగ్రహం



- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని ఆదేశం
- సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రావీణ్య


4




2

## మాదకద్రవ్యాలకు యువత
# దూరంగా ఉండాలి

- మత్తుకు అలవాటు పడి ఆరోగ్యం, కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దు
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




# కొత్త మీటర్ల నయా దందా!

## విద్యుత్ శాఖలో సిబ్బంది, కాంట్రాక్టర్ల దోపిడీ

- దరఖాస్తు వినియోగదారుడిది... ఫోన్ నంబర్ అక్రమార్కులది..
- విద్యుత్ కనెక్షన్లకు కట్టాల్సిన ఫీజు తెలియకుండా పన్నాగం
- ఒకే ఫోన్ నంబరుతో వేల సంఖ్యలో దరఖాస్తులు
- అందినకాడికి దండుకుంటున్న అక్రమార్కులు
- మౌనం వహిస్తున్న విద్యుత్ ఉన్నతాధికారులు

3

విద్యుత్ శాఖలో నయా దందాకు అక్రమార్కులు తెరలేపారు..ఇప్పటికే అధికారులు, సిబ్బంది అవినీతి, అక్రమాల వల్ల అభాసుపాలవుతున్న విద్యుత్ శాఖ తాజాగా కొత్త మీటర్ల కేటాయింపులో నయాదందాకు శ్రీకారం చుట్టారు. నూతన విద్యుత్ మీటర్ కావాల్సిన వినియోగదారులను ముందుగానే కొంతమంది సిబ్బంది, కాంట్రాక్టర్లు కుమ్మక్కై అంచనాలు తయారు చేయించి వారే దగ్గరుండి మీటరు మంజూరు చేయించే పని పెట్టుకున్నారు. ఈ సమయంలోనే దరఖాస్తులో వినియోగదారుని సెల్ నంబరుకు బదులు కాంట్రాక్టర్ల నంబర్లు వేస్తూ డిస్కంకు పంపిస్తున్నారు. దీంతో మీటరు కోసం చెల్లించాల్సిన ప్రభుత్వ రుసుము వివరాలు వినియోగదారునికి తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు. దీంతో వినియోగదారుడు చెల్లించేదానికంటే రెట్టింపు అంచనాలు వేస్తూ దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారమంతా ఉన్నతాధికారులకు తెలిసినా నిమ్మకుండి పోతున్నారంటే వారికి కూడా ఈ దోపిడీలో భాగస్వామ్యం ఉందనే ప్రచారం సాగుతోంది.

- సంగారెడ్డి ప్రతినిధి, (సిరిన్యూస్)

## రోడ్డు పక్కనే
# మద్యం వ్యాపారం!






- పవిత్ర క్షేత్రాన్ని అపవిత్రం చేస్తున్న వైనం
- రాకపోకలకు ఇబ్బంది..
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు..
- రోడ్డు పక్కనే మద్యం దుకాణాలు.. రాకపోకలకు అవస్థలు

4

## కేసీఆర్ ఇల్లు కట్టిస్తే..
# రేవంత్ రెడ్డి కూల్చేస్తుండు



- జూబ్లీహిల్స్ ఎన్నిక రెఫరెండం అని చెప్పగలరా ?
- మంత్రులు వస్తే జనం తిడుతున్నరు..
- జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి..
- మాజీ మంత్రి హరీష్ రావు

5

పేదలకు కేసీఆర్ ఇల్లు కట్టిస్తే.. రేవంత్ సర్కార్ కూల్చేస్తుందని, జూబ్లీహిల్స్ ఎన్నిక రెఫరండం అని కాంగ్రెస్ చెప్పే దమ్ముందా అంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. కొల్లూరు డబుల్ బెడ్ రూమ్స్‌కు పేరు కేసీఆర్ నగర్ అనే పేరు పెట్టుకున్నాంమని, ఇన్ని ఇళ్లు చూసి కేసీఆర్ ఇంత పెద్ద ఇల్లు కట్టాడా? అని ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. ఇన్ని రోజుల్లో ఒక్క మంత్రైనా వచ్చారా అంటూ ప్రశ్నించారు. మాగంటి గోపీనాథ్ భార్య కన్నీళ్లు పెట్టుకుంటే కాంగ్రెస్ నాయకులు దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వాళ్ళు చనిపోతే వాళ్ల భార్యలు రోదించరా అని ప్రశ్నించారు.

- అమీన్పూర్, (సిరి న్యూస్)

# ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలి



- వందేమాతరానికి @150ఏళ్ళు
- తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్

**మెదక్ నవంబర్ 7(సిరిన్యూస్) :** భారత స్వాతంత్రోద్యమానికి ఊపిరులూదిన వందేమాతర గీతం విరచితమై నూట యాభై ఏళ్ళు పూర్తయిన సందర్భంగా గీతా స్కూల్లో జరిగిన వందేమాతరం వేడుకలకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు.వందేమాతర గీతం కోట్లాది దేశ ప్రజలలో స్వాతంత్రోద్యమ కాంక్షను రగిలించిందని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల్ని, గురువుల్ని, దేశాన్ని గౌరవించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.రంగ కృష్ణ,ఎస్.ఐ లు యాదగిరి,కుమారి జ్యోతి,పాఠశాల కరస్పాండెంట్ పి .రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్,నారాయణ గుప్త,ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ , వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## యావత్ భారతాన్ని ఏకంచేసిన గీతం వందేమాతరం



- జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్

**మెదక్ నవంబర్ 7 (సిరిన్యూస్) :**యావత్ భారతదేశాన్ని ఏకం చేసిన గీతం వందేమాతరం అని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్ఓ భుజంగరావు,కలెక్టరేట్ ఏవో యూనస్,డీఈఓ రాధా కిషన్, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాస రావు, సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు సిబ్బందితో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం "వందేమాతరం" అన్నారు.ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయం జిల్లా అధికారులు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యావత్ భారతాన్ని ఏకం చేసిన వందేమాతరం

***జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్***

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 7 (సిరి న్యూస్) :** యావత్ భారత జాతిని ఏకం చేసి, భారతీయులందరిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం అని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం చారిత్రాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని, అది భారతీయులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సామూహిక గీతాలాపన కార్యక్రమం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒకేసారి నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## వందే మాతరం గీతం స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తిదాయకం

- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 7 (సిరి న్యూస్):** వందే మాతరం జాతీయ గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంవత్సరం పొడువున అనగా 2025 నవంబర్ 7 నుండి 2026 నవంబర్ 7 వరకు స్మారక కార్యక్రమాల ద్వారా వందేమాతరం 150-వసంతాల ఉత్సవాలను జరుపుకోవాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయంలో సిబ్బందితో కలిసి వందేమాతరం జాతీయ గీతం ఆలపించడం జరిగిందని అన్నారు. వందేమాతర గీతాన్ని బంకిమ్ చంద్ర చటర్జీ 1875లో రాశారు. వందే మాతరం అంటే మాతృభూమికి వందనం, అని అర్థం. వందే మాతరం నినాదం బ్రిటిష్ పాలనకు వ్యతిరేక పోరాటంలో ఒక స్ఫూర్తి నినాదంగా నిలిచింది. 1905లో బెంగాల్ విభజన సమయంలో ప్రజలు ఈ నినాదాన్ని పాడుతూ బ్రిటిష్ వ్యతిరేక ఆందోళనలు చేశారు. బాల గంగాధర తిలక్, లాలా లజపతరాయ్, అరవింద ఘోష్, బిపిన్ చంద్ర పాల్ వంటి నేతలు ఈ గీతాన్ని ప్రజల్లో తీసుకెళ్లారు. స్వాతంత్ర్య అనంతరం 24 జనవరి 1950 లో భారత రాజ్యాంగ సభ వందే మాతరం ను జాతీయ గీతంగా గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావ్, ఆర్ఐ లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస్ రావ్, ఆఫీసు సూపరిడెంట్స్ అశోక్, మెహనప్ప, డీపీఓ సిబ్బంది తదితరులు ఉన్నారు.




## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**మనోహరాబాద్, నవంబర్ 7. సిరి న్యూస్) :** మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, మత్తు అలవాటు పడి ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ హితవు పలికారు. శుక్రవారం మనోహరాబాద్ లోని ఐటిసి పారిశ్రామిక కేంద్రంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన, కొనుగోలు చేసిన, అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అందించాలన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిరోధించాలని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిశ్రమ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్, ఐటిసి పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక ఎస్సై సుభాష్ గౌడ్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొత్త మీటర్ల నయా దందా!

## విద్యుత్ శాఖలో సిబ్బంది, కాంట్రాక్టర్ల దోపిడీ

- దరఖాస్తు వినియోగదారుడిది... ఫోన్ నంబర్ అక్రమార్కులది..
- విద్యుత్ కనెక్షన్లకు కట్టాల్సిన ఫీజు తెలియకుండా పన్నాగం
- ఒకే ఫోన్ నంబరుతో వేల సంఖ్యలో దరఖాస్తులు
- అందినకాడికి దండుకుంటున్న అక్రమార్కులు
- మౌనం వహిస్తున్న విద్యుత్ ఉన్నతాధికారులు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 7 (సిరిన్యూస్):** కొంతమంది విద్యుత్ కాంట్రాక్టర్‌లు, ఉద్యోగులు పరస్పరం కుమ్మక్కై ప్రజలను మోసం చేస్తున్నారు. కొత్త కనెక్షన్లు, మీటర్ కేటాయింపు, లోడు పెంపు పనుల్లో అక్రమాలు నెలకొన్నాయి. కనెక్షన్ ఇవ్వడానికి అవసరమైన స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ వంటి పనులు ప్రధానంగా కాంట్రాక్టర్ల చేత నిర్వహిస్తున్నారు. దరఖాస్తు చేసేందుకు వచ్చిన వినియోగదారులను సిబ్బంది ఒక నిర్దిష్ట కాంట్రాక్టర్ వద్దకు పంపి అంచనా వ్యయం పొందేలా చేస్తున్నారు. అక్కడి నుంచి అక్రమ దందా మొదలవుతుంది. అంచనాలు ఇచ్చిన కాంట్రాక్టర్లు, విద్యుత్ సిబ్బంది కలిసి దరఖాస్తులో వినియోగదారుల ఫోన్ నంబరు స్థానంలో తమ నంబరు రాయించి, డిస్కమ్‌కు దాన్ని పంపుతున్నారు. కనెక్షన్ మంజూరు, ఫీజు వివరాలు, పనిలో చేయవలసిన విషయాలన్నింటినీ ఆ నంబరు ద్వారా డిస్కం నుంచి సందేశాలు పంపిస్తున్నారు.



### కొత్త కనెక్షన్ పేరుతో వసూళ్ల దందా..

కొత్త విద్యుత్ కనెక్షన్‌కి డిస్కమ్ ద్వారా అధికారికంగా రూ.2వేలు మాత్రమే చెల్లించాల్సి ఉన్నా, కొందరు మధ్యవర్తులు, సిబ్బంది కలిసికట్టుగా వినియోగదారుల వద్ద రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. అధికారులకు లంచాలు అందించాల్సిన అవసరం ఉందని మరింత మొత్తాన్ని కూడా డిమాండ్ చేస్తున్నారు. కనెక్షన్ త్వరగా తీసుకోవాలనే ఆతృతతో వినియోగదారులు ఈ అధిక వసూళ్లను మౌనంగా భరిస్తున్నారు.

### రూ. 70 వేలలోపు ఖర్చు డిస్కం సంస్థ భరించాలి...

కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు రూ.70 వేలకు మించని ఖర్చును డిస్కం భరించే విధంగా నిబంధనలు ఉన్నాయి. అయితే కొన్ని ప్రయోజనాల కోసం ప్రస్తుత కరెంట్ లైన్ నుంచి కొత్త బోరు వద్దకు స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలన్నపేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. నిజంగా ఎక్కువ భాగం కనెక్షన్లకు రూ.70 వేలకు లోపే అవసరమైన ఏర్పాట్లు పూర్తవుతాయని, రైతులకు అదనపు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని సీనియర్ ఇంజినీరు ఒకరు వ్యాఖ్యానించారు.

### లోడ్ పెంచాలన్నా.. తగ్గించాలన్నా చేతివాటమే.

2025 అక్టోబర్ 30 నాటికి సంగారెడ్డి జిల్లాలో 800331 మీటర్లు వినియోగంలో ఉన్నా వినియోగంలో లేనివి 58497 మీటర్లు ఉన్నాయి. ఇందులో చాలా కనెక్షన్లు ఎన్నో సంవత్సరాల క్రితం తక్కువ విద్యుత్ లోడును బట్టి మంజూరు చేయబడ్డాయి. ఆధునిక కాలంలో ఇంట్లో టీవీ, ఫ్రిడ్జ్, ఏసీ, వాషింగ్ మెషీన్‌ల వంటి గృహోపకరణాల వాడకం పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా భారీగా పెరిగింది. గతంలో 2-3 కిలోవాట్ విద్యుత్ లోడుతో కనెక్షన్ తీసుకున్న ఇళ్లలో ఇప్పుడు 5-10 కిలోవాట్ల విద్యుత్ వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ లోడు పెంపునకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ కొంతమంది కాంట్రాక్టర్లు, సిబ్బంది తమ ఫోన్ నంబర్లతో నకిలీ దరఖాస్తులు చేసి ప్రజలనుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అలాగే గృహ అవసరాల కొరకు భవిష్యత్తులో విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కువ విద్యుత్ లోడును కలిగి ఉన్న వినియోగదారులు ఎప్పుడైనా విద్యుత్ లోడును తగ్గించుకోవాలంటే నామమాత్రపు ఫీజు కట్టి లోడ్ తగ్గింపుకు దరఖాస్తు చేసుకుంటే విద్యుత్ సంస్థలు ఆ దరఖాస్తు పరిశీలించి అవసరమైన లోడును సరిచేసే వెసలుబాటు ఉంటుంది. కానీ విద్యుత్ లోడును తగ్గించాలన్నా కూడా అక్రమార్కులు, కాంట్రాక్టర్లు లేనిపోని విధానాలు చెప్పి వినియోగదారులను అయోమయంలో పడేసి దొరికిందే అదనుగా వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న దాఖలాలు కోకొల్లలు.

### అపార్టుమెంట్ల విద్యుత్ కనెక్షన్ అంటే పండగే...

కొత్త అపార్టుమెంట్లు, గ్రూప్ హౌస్‌లు నిర్మాణంలో విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, మీటర్ కేటాయింపు, పేరు మార్పు, కేటగిరీ మార్పు వంటి సేవల కోసం కాంట్రాక్టర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది లంచాలు తీసుకోవడం సాధారణంగా మారింది. పని వీలుగా జరిగేందుకు, కనెక్షన్‌ను సకాలంలో మంజూరు చేయాలంటే అధికంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు పెద్ద మొత్తంలో లంచాలు డిమాండ్ చేయడం, కనెక్షన్ ఆమోదంలో ఆటుపోటులు, మీటర్ ఆర్డర్ మంజూరులో ఆలస్యం వంటి సమస్యలు తరచుగా వెలుగు చూస్తున్నాయి.

### ఒక మీటర్ రీడర్ కు 1,928 దరఖాస్తులు...

సంగారెడ్డి జిల్లోలో నెలనెలా ఇంటింటికీ తిరిగి కరెంటు మీటర్ రీడింగ్ నమోదు చేసే ఒక మీటర్ రీడర్ ఫోన్ నంబరు (డిఫాల్ట్ సెల్ నెంబర్) తో కొత్త కనెక్షన్ కోసం డిస్కంకు ఏకంగా 1,928 దరఖాస్తులు అందాయి. వినియోగదారుల నంబర్లను దరఖాస్తుల్లో రాయలేదు. కనెక్షన్ మంజూరు కాగానే ఈ మీటర్ రీడర్ నంబరుకు ఎంత రుసుం చెల్లించాలనే ఎస్ఎంఎస్ వెళ్తుంది. ఎక్కువ సొమ్ము డిమాండ్ చేసి అలా ఇచ్చిన వారికే తొలుత కొత్త కనెక్షన్ ఏర్పాటు చేస్తున్నారు.




### అక్రమార్కులపై చర్యలేవి ?

విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కొత్త విద్యుత్ మీటర్ల కుంభకోణంలో పాల్పడ్డ కిందిస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు చర్యలు తీసుకొని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యంగా ప్రధాన పట్టణాలలో ఇతర రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి ఉపాధి పొందుతూ ఇక్కడే గృహ నిర్మాణాలు చేపట్టిన వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వారి అవసరాన్ని ఆసరాగా తీసుకొని పలువురు విద్యుత్ సిబ్బంది అక్రమంగా కొత్త మీటర్లు ఇప్పిస్తామని పెద్ద మొత్తంలో డబ్బులు దండుకున్న సందర్భాలు నిత్యం వినిపిస్తూనే ఉంటాయి. అయినప్పటికీ విజిలెన్స్, డిస్కం విద్యుత్ ఉన్నతాధికారులు ఉన్నప్పటికీ కూడా జిల్లాలో ఇలాంటివి తరచు వార్తల్లోకి రావడం, అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడంతో వారి ఆగడాలకు అద్దు, అదుపు లేకుండా పోయింది. ఇప్పటికైనా జిల్లాలోని పలు విద్యుత్ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి ఒకే కుర్చీకి అతుక్కుపోయి ఉన్న విద్యుత్ అధికారులను స్థానచలనం చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# రోడ్డు పక్కనే మద్యం వ్యాపారం!




- పవిత్ర క్షేత్రాన్ని అపవిత్రం చేస్తున్న వైనం
- రాకపోకలకు ఇబ్బంది..
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు..
- రోడ్డు పక్కనే మద్యం దుకాణాలు... రాకపోకలకు అవస్థలు

**ఝరాసంగం నవంబర్ 6 (సిరి న్యూస్ ):** పవిత్ర పుణ్యక్షేత్రం, దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం గల ఝరాసంగంలోనికి ప్రవేశించగానే రోడ్డు పక్కనే ముందుగా రెండు మద్యం దుకాణాలు దర్శనమిస్తుంటాయి.ఝరాసంగం నుండి జహీరాబాద్ కు వెళ్లే ప్రధాన రోడ్డు కావడంతో ఎప్పుడు రద్దుగా ఉంటుంది.దీనికి తోడు ఇక్కడ మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో అనుక్షణం ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.అయితే కేతకి పుణ్యక్షేత్రానికి వచ్చే కర్ణాటక,మహారాష్ట్రాలకు చెందిన భక్తులే కాకుండా స్థానికులు కూడా మద్యం దుకాణాల మూలం గా నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కేతకి సంగమేశ్వర వైన్స్ పేరు గల మద్యం షాపు పూర్తిగా రోడ్డుకు ఆనుకునే ఏర్పాటు చేశారు. ఈ దుకాణంలో విచ్చలవిడిగా మద్యం కొనుగోలు చేసిన వారు దుకాణం ముందురోడ్డు పైనే మద్యం తాగి అక్కడే పడిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అదే విధంగా ఈ దుకాణం పక్కనే ఇళ్ళు ఉండడంతో మందుబాబుల ఆగడాలతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ దుకాణం ముందు పలు సార్లు ఇక్కడ ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొన్న సంఘటనలు కూడా ఉన్న సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి.ఈ షాపును తొలగించాలని గతంలో స్థానికులు పలుమార్లు కోరిన మామ్ముళ్లకు అలవాటు పడిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.దీంతో ప్రజల సమస్యలు నిత్య కృత్యం అయ్యాయి.అంతేగాక పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న అధికారులు కిమ్మనక పోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుకాణం నుండి ఆటోలు ఇతర వాహనాల్లో అక్రమంగా మద్యంను గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపులకు తరలించి అధిక ధరలకు అమ్మకాలు చేపడుతున్నారు.దీంతో తాగుబోతుల జేబులకు చిల్లులు పడుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కాక ఇటీవలే జిల్లాలో మద్యం టెండర్లు పూర్తి చేయడంతో కొత్తగా ఝరాసంగంలో ఏర్పాటు చేసే మద్యం దుకాణాలను నివాస ప్రాంతాలు, ప్రధాన రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేయాలని,లేనిపక్షంలో ఉద్యమిస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.






# పారిశుధ్య సమస్యపై కలెక్టర్ ఆగ్రహం





## పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని ఆదేశం

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 7 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ సమస్యపై కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రధానోపాధ్యాయులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంగారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో శానిటేషన్ సమస్య, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడం తో పాటు , పాఠశాలలో శానిటేషన్ సమస్య కలెక్టర్ దృష్టికి రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ను ఆదేశించారు . పాఠశాలలో సానిటేషన్ సిబ్బందిని తొలగించి నూతన శానిటేషన్ సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించారు . ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటి నుండే ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు సిబ్బంది కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.







# కేసీఆర్ ఇల్లు కట్టిస్తే..
# రేవంత్ రెడ్డి కూల్చేస్తుండు





- జూబ్లీహిల్స్ ఎన్నిక రెఫరెండం అని చెప్పగలరా ?
- మంత్రులు వస్తే జనం తిడుతున్నరు..
- జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి..
- మాజీ మంత్రి హరీష్ రావు

**అమీన్పూర్, నవంబర్ 7 (సిరి న్యూస్)** పేదలకు కేసీఆర్ ఇల్లు కట్టిస్తే.. రేవంత్ సర్కార్ కూల్చేస్తుందని, జూబ్లీహిల్స్ ఎన్నిక రెఫరండం అని కాంగ్రెస్ చెప్పే దమ్ముందా అంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. పటాన్చెరు నియోజకవర్గంలోని కొల్లూరు కెసిఆర్ నగర్ డబుల్ బెడ్రూమ్ కాలనీవాసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. హరీష్ రావు మాట్లాడుతూ ఈ కాలనీకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడికి వస్తే కుర్చీలు ఖాళీగా కనిపించాయని, మన మీటింగ్కు మూడుసార్లు కుర్చీలు తెప్పించినా సరిపోవడం లేదన్నారు. కొల్లూరు డబుల్ బెడ్ రూమ్స్కు పేరు కేసీఆర్ నగర్ అనే పేరు పెట్టుకున్నాంమని, ఇన్ని ఇళ్లు చూసి కేసీఆర్ ఇంత పెద్ద ఇల్లు కట్టాడా? అని ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. ఇన్ని రోజుల్లో ఒక్క మంత్రైనా వచ్చారా అంటూ ప్రశ్నించారు. మాగంటి గోపీనాథ్ భార్య కన్నీళ్లు పెట్టుకుంటే కాంగ్రెస్ నాయకులు దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వాళ్ళు చనిపోతే వాళ్ల భార్యలు రోదించరా అని ప్రశ్నించారు. ఎన్నిక సమయంలో అది ఇస్తాం, ఇది ఇస్తాం అని ప్రలోభాలు చేస్తున్నారని, అన్నం పెట్టిన కేసీఆర్ను మర్చిపోతమా? అంటూ ప్రశ్నించారు. ఈ ఎన్నికలు కారు గుర్తుకు ఓటు వేసి ఆడపడుచును గెలిపించాలని కోరారు. మంత్రులు జూపల్లి కృష్ణారావుకు, పొన్నం ప్రభాకర్కు జూబ్లీహిల్స్ ఓటర్లు చుక్కలు చూపించారన్నారు. ఓటుకు రూ.3వేలు ఇస్తామని కాంగ్రెస్ చెబుతున్నది. తీసుకుని మిగతా రెండేళ్లలో ఇస్తామన్న డబ్బులు కూడా అడగాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చక సిగ్గు లేకుండా మళ్ళీ ఏదో చేస్తా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నాడనీ ఆరోపించారు. రేవంత్ రెడ్డికి కేసీఆర్ చేసిన అభివృద్ధి కనపడటం లేదంటే.. ఆయన అంధుడు అయిన ఉండాలే.. లేదంటే పిచ్చోడు అయిన ఉండాలని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్లో ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. రేవంత్ రెడ్డి ఇల్లు కట్టకపోగా ఉన్న ఇండ్లను కూల్చాడన్నారు. కేసీఆర్ ముస్లింలను మోసం చేయలేదు.. సహాయం చేశాడన్నారు. కాంగ్రెస్ లేకపోతే ముస్లిం లేరు అని రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై యావత్ తెలంగాణ ముస్లింలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 11వ జరిగే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు గుద్దితే.. కాంగ్రెస్ వాళ్లు కనుమరుగు కావాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఆరోగ్యానికి... గజగజ వనికించే చలి

(సిరి న్యూస్, గుమ్మడిదల) : గజగజ వనికించే చలి ఈ కాలంలో పిల్లల నుంచి వృద్దుల వరకు పలు రకాల అనారోగ్యాలు దరిచేరుతాయి. జలుబు, దగ్గు, పడిశంతో తీవ్ర ఇబ్బందులు పడతారు. నిద్రలేచిన దగ్గర నుండి ప్రతి విషయంలోనూ అశ్రద్ధ ఉంటుంది. ఈ కాలంలో దాహం లేదు. శరీరం పొడి బారుతుంది. దీంతో అనారోగ్యాలు దరిచేరుతాయి. ఇలాంటి వాతావరణంలో ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పాటు వేడిని కలిగించే ఆహార వ్యాయామాలు తప్పనిసరి అవసరం. శీతాకాలం ఎంత త్వరగా ముగుస్తుందా అని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. దాహం వెయ్యని ప్రస్తుత పరిస్థితులలో నీటిని ఏం తాగుదామని చాలా మంది అనుకుంటారు ఈ కాలంలో ఎటువంటి ఆహారం అవసరం ఎంత నీరు తాగాలి అంటే దానికి చక్కని పరిష్కారం ఉంది. శీతాకాలంలో చిరుధాన్యాల వినియోగానికి పెద్ద పీట వేయాలి తృణధాన్యాలు ఆకుకూరలు ఆహారమే చక్కటి పరిష్కారం. చలి బాగా ఉందని చాలామంది వ్యాయామానికి దూరంగా ఉంటారు. దీనివల్ల శరీరం చురుకుదనం తగ్గుతుంది. ఈ తరుణంలో రోజు 45 నిమిషాలు వ్యాయామం తప్పకుండా చేయాలి.

**రాగి జావాతో ఎంతో లాభం**

రాగి జావాలో ఐరన్ కాల్షియం పీచు పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు తక్కువగా ఉంటాయి వేసవిలో ఒంట్లో ఉన్న వేడిని ఇది తగ్గించి శీతాకాలంలో వేడిని పెంచే గుణం ఒక్క రాగులకు మాత్రమే ఉంటుంది. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని సమపాలలో సమకూరుస్తుంది.

**ఆకుకూరలతో ప్రయోజనాలు ఎన్నో**

శీతాకాలంలో అందుబాటులో ఉన్న ఆకుకూరలన్నీ అవసరమైన ఆంటీ యాక్సిడెంట్ లను శరీరానికి అందిస్తాయి ఇనుము, కాల్షియం ఉండి ఎముకల పటుత్వానికి పాలకూర ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ ఆకుకూరలలో సి విటమిన్ తోపాటు ఐరన్, మాంసం కృత్తులు వంటి ఆరోగ్యానికి ఎంతగానో అందిస్తాయి.

- **చలికాలంలో దరిచేరే అనారోగ్యాలు**
- **శీతాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి**
- **వ్యాయామంపై అశ్రద్ధ వద్దు**

**వ్యాధులకు దూరంగా ఉందాం**

శీతాకాలం అంటే ఊపిరితిత్తుల సమస్యలు అధికంగా ఉంటాయి. అస్తమాతో బాధపడేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అవిసె గింజల కషాయం దగ్గు ఆయాసం నుంచి ఉపశమనం ఇస్తుంది గొంతు నొప్పి తగ్గించే గుణం ఇందులో ఉంది ఇక ఉసిరి దృష్టి బలహీనతను దూరం చేస్తుంది. బొప్పాయి గొప్ప జీర్ణకారే కాకుండా కడుపునొప్పి వాంతులు విరోచనాలు అరికడుతుంది. తులసి ఆకుల కషాయం జలుబు దగ్గు జ్వరం తగ్గుదలకు ఉపకారిస్తుంది. అదే విధంగా జిలకర శరీరానికి తగిన వేడిమిని నివ్వడమే కాకుండా తేమనందిస్తుంది.

## గణితం, గణాంకాలలో
# మదన్ కుమార్‌కు పీహెచ్‌డీ



పటాన్ చెరు, నవంబర్ 7, (సిరి న్యూస్) : హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఆర్. మదన్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. సాగదీసిన షీట్ పై మాగ్నెటో హైడ్రో డైనమిక్ (ఎంహెచ్‌డీ) నాన్‌న్యూటోనియన్ నానో ఫ్లూయిడ్ ప్రవాహంలో ఉష్ణ బదిలీ లక్షణం పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాసరాజు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మదన్ కుమార్ అయస్కాంత, పోరస్ మీడియా ప్రభావాల కింద నానోఫ్లూయిడ్ డైనమిక్స్ యొక్క అధునాతన నమూనాలపై అధ్యయనం చేసినట్టు తెలియజేశారు. అది క్రాస్‌డిఫ్యూజన్ ప్రభావాలు, జిగట దుర్వినియోగం, క్రియాశీలత శక్తి, ఉష్ణ వికిరణం, రసాయన ప్రతి చర్యలను పరిశీలిస్తుందన్నారు. బలమైన సంఖ్యా పద్ధతులను ఉపయోగించి సాగదీసిన షీట్ లపై ద్రవఉష్ణ పరస్పర చర్యలపై కొత్త అంతర్దృష్టులను పొందడానికి జెఫ్రీ, విలియమ్సన్ ద్రవ ప్రవాహ నమూనాలను ఉపయోగిస్తుందని తెలిపారు. ఈ పరిశోధనా ఫలితాలు బయోమెడికల్ ఇంజనీరింగ్, మైక్రోఫ్లూయిడిక్స్, నానోటెక్నాలజీ, ఎనర్జీ స్టోరేజ్, ఆప్టికల్ పరికరాలు, స్మార్ట్ మెటీరియల్స్ లో ఉపయోగించగల అవకాశాలు కలిగి ఉన్నట్టు వివరించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దివ్యాంగులకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 7 (సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లాలోని దివ్యాంగులు దివ్యాంగుల సంక్షేమము కొరకు పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు తెలంగాణ ప్రభుత్వము వారు దివ్యాంగుల సాధికారత కొరకు దివ్యాంగుల రాష్ట్ర స్థాయి అవార్డుల-2025 కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది. వ్యక్తిగత క్యాటగిరి దివ్యాంగ ఉత్తమ ఉద్యోగి, దివ్యంగుల రోల్ మాడల్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన దివ్యాంగ చిన్నారులు, దివ్యాంగుల పునరావాసము కొరకు పని చేయుచున్న ఉత్తమ వ్యక్తి, దివ్యాంగుల కొరకు ఉత్తమ నూతన ఉపకరణముల పరిశోధన, ఆవిష్కరణలు చేసిన వ్యక్తి. ఉత్తమ సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల క్యాటగిరి దివ్యాంగుల పునరావాసము కొరకు విశిష్ట కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థ, ప్రయివేటు రంగంలో దివ్యాంగులకు ఉపా కల్పిస్తున్న ఉత్తమ యజమాని లేదా ఏజెన్సి, మెదలైన వివిధ క్యాటగిరిలలో నిర్దిష్ట ప్రమాణాలు నెరవేర్చిన అర్హత గల అభ్యర్థులు లేదా సంస్థల నుండి దివ్యాంగుల రాష్ట్ర స్థాయి అవార్డుల 2025 కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. ఉపాధి నిర్దిష్ట దరఖాస్తు తో పాటు బయో డేటా వివరాలు మరియు సంబందిత డాక్యుమెంట్లు మరియు సాదించిన విజయాల సంగ్రహంతో (2 సెట్లు) 17 నవంబర్ 2025, సా.5.00 గంటలలోగా జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సమీకృత కలెక్టర్ కార్యాలయము. సంగారెడ్డి యందు అందజేయవలెను. ఈ దరఖాస్తులను సంచాలకులు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, హైదరాబాదు వారికి పంపబడును. రాష్ట్ర రాష్ట్ర స్థాయిలో వచ్చిన దరఖాస్తుల నుండి రాష్ట్ర స్థాయి కమిటీ ఎంపిక చేసిన దివ్యంగులు, సంస్థలకు డిసెంబర్ 3 వ తేదిన జరుగు రాష్ట్ర రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల కార్యక్రమములో అవార్డు అందజేయడం జరుగుతుంది. కావున నిర్దిష్ట ప్రమాణాలు నెరవేర్చిన అర్హత గల ఉత్తమ ప్రతిభకనబరచిన దివ్యాంగులు లేదా విశిష్ట సేవలంచిన సంస్థలు తమ దరఖాస్తులను అందజేయాలని తెలియజేయనైనది. దరఖాస్తు ఫారము ఇతర వివిరములకై వెబ్ సైట్ ను సందర్శించగలరని కె లలిత కుమారి జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంగారెడ్డి జిల్లా అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రాజంపేట నుండి ఈద్గా వరకు సీసీరోడ్డు నిర్మాణం

- **ఫిల్టర్ బెడ్ లో అభివృద్ధి పనులకు 2 కోట్ల హెచ్ఎండీఏ నిధులు విడుదల**



సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 7 (సిరి న్యూస్): సంగారెడ్డి ఫిల్టర్ బెడ్ వద్ద జగ్గారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట ఎక్స్ రోడ్ నుండి ఫిల్టర్ బెడ్ మీదుగా ఈద్గా రోడ్ పూర్తిగా చెడిపోయిందని, వర్షాలు వస్తె బురదమయంగా మారి నడవటానికి వీలు లేకుండా మారిందని స్థానికులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఫిల్టర్ బెడ్ లో వాచ్మెన్ రూం లేదని , సీసీ లేక ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ సిబ్బంది జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులు సూచించారు. ఈ ప్రతిపాదనల పై టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల , జగ్గారెడ్డి వినతి మేరకు హెచ్ఎండిఏ అధికారులు 2 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది.

# వీధి కుక్కల దాడికి ఆవు, లేగ దూడలు మృతి

- **జీవనాధారం కోల్పోయిన రైతు**
- **వీధి కుక్కల బారి నుండి రక్షించండి**



గుమ్మడిదల, నవంబర్ 7 (సిరి న్యూస్) : ఊర కుక్కల దాడిలో ఆవు,రెండు లేగ దూడలు మృతి చెందిన సంఘటన మంబాపూర్ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం గుమ్మడిదల పురపాల సంఘానికి చెందిన సంఘం కుమార్ తన వ్యవసాయ పంట పొలాలైన మంబాపూర్ గ్రామ సమీపంలో ఉన్న స్థలంలో పాడి పశువులను పెంచుతూ జీవనోపాధి పొందుతున్నట్లు రైతు తెలిపారు. రోజువారి లాగా గురువారం రాత్రి ఆవుల నుండి పాలు తీసిన అనంతరం పాకలో పశువులను వదిలి వెళ్లినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం యథావిధిగా వ్యవసాయ పంట పొలం వద్దకు వచ్చేసరికి పశువుల పాక వద్ద దాదాపు 15 ఊర కుక్కలు ఆవు, లేగ దూడలపై దాడి చేయడంతో ఆవు,రెండు లేగదు దూడలు అక్కడికి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. త్వరలో ఆవు మరో ఆవుకు జన్మనిచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో లక్షన్నర వరకు నష్టం వాటిల్లిందని జీవనోపాధి కోల్పోయామని రైతు కుమార్ తెలిపారు.

**జీవనోపాధి కోల్పోయాం : రైతు సంఘం కుమార్**

ఊర కుక్కల దాడిలో ఆవు, రెండు లేగ దూడలు మృతి చెందడంతో తాము జీవనోపాధిని కోల్పోయినట్లు రైతు సంఘం కుమార్ తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ ఊరు కుక్కల వల్ల పంట పొలాలకు పోవాలంటే భయాందోళనకు గురి కావలసిన పరిస్థితి ఎదురవుతుందన్నారు.





# క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు





**హత్నూర, నవంబర్ 07,(సిరి న్యూస్) :**సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రమైన స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాలలో తేదీ 6,7,8 తేదీలలో జరిగే వేడుక అత్యంత వైభవంగా ఆరంభమయ్యాయి . శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లు రసవత్తరంగా క్రీడాస్ఫూర్తితో ఉత్సాహంతో జరిగాయి.

**అండర్ 14.**

చెస్ క్రీడలో ఉప్పల్ పాఠశాల క్యారమ్స్ లో సింగూర్ పాఠశాల అండర్ 19 క్యారమ్స్ లో ఉప్పల్ పాఠశాల చెస్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజ్, హత్నూర విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించి ప్రథమలుగా నిలిచారు. వాలీబాల్ అండర్ 14 లో షేక్పేట్ పాఠశాల అండర్ 17 లో కొండాపూర్ అండర్ 19 సింగూర్ పాఠశాల తమ సత్తా చాటి ప్రథమ విజేతలుగా నిలిచారు. హ్యాండ్ బాల్ పోటీలు అండర్ 17 లో కొండాపూర్ పాఠశాల అండర్ 19 లో హత్నూర బిఆర్ అంబేద్కర్ కాలేజ్ విద్యార్థులు లాఘవంగా బంతులు వేస్తూ ప్రథమ విజేతలుగా నిలిచారు. కబడ్డీ క్రీడల్లో అండర్ 14 షామీర్ పేట్ పాఠశాల అండర్ 19లో సింగూర్ విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో ప్రత్యర్థి జట్లులను చిత్తు చేసి మొదటి శ్రేణి క్రీడా కుమారులు గా నిలిచారు. టెన్నికాయిట్ క్రీడలో అండర్ 19 లో ఉప్పల్ పాఠశాల అండర్ 17లో న్యాల్ కల్ పాఠశాల, అండర్ 14లో శామీర్ పేట పాఠశాల ప్రథ మ బహు మతి పొందారు. బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్ 19 నల్ల వాగు పాఠశాల, అండర్ 17 లో షామీర్పేట్ పాఠశాల, విజేతలైనారు. కోకో క్రీడల్లో అండర్ 19 సింగూర్ పాఠశాల అండర్ 17 న్యాల్కల్ పాఠశా ల ప్రథములుగా నిలిచి తమ సత్తా చాటారు. ఇంకా కొన్ని క్రీడల్లో ఫైనల్ మ్యాచ్లు కావలసి ఉన్నవి. ఈరోజు ఉద యం నుంచి జరిగిన అన్ని క్రీడలలో ప్రథములుగా నిలి చిన విజేతలకు క్రీడా శిక్షకులు, అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్, అభినందనలు తెలిపారు.రన్నర్ లుగా నిలిచిన పాఠశాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అప్పుల బాధ భరించ లేక ఉరివేసుకుని యువకుడి మృతి

**పటాన్ చెరు, నవంబర్,7 (సిరి న్యూస్) :**మండల పరిధిలోనీ ఐనోల్ గ్రామానికి చెందిన మన్నే ప్రభాకర్,(35) అనే యువకుడి అప్పుల బాధ భరించ లేక ఉరివేసుకుని మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన మన్నే ప్రభాకర్ కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రెండు ఏళ్ల క్రితం గ్రామం లో కొత్తగా ఇల్లు కట్టుకున్నాడు. ఇతనికి బచ్చుగూడ కు చెందిన మహేశ్వరి తో 15 ఏళ్ళ క్రితం పెళ్లి జరిగింది. ఇద్దరు పిల్లలు ఒక అబ్బాయి, ఒక అమ్మాయి. 6, 9 వ తరగతి చదువుతున్నారు. పిల్లల ఫీజులు, ఇంటి కోసం చేసిన అప్పులు బాధించ సాగాయి. ఈ నేపథ్యంలో తరచూ ఇవే విషయాలు బార్య మహేశ్వరి తో చెప్పుకుంటూ బాధ పడేవాడు. గత వారం కిందట మహేశ్వరి తన ఆరోగ్యం బాగా లేకుంటే తల్లి గారింటికి వెళ్ళిన సమయంలో ఇంట్లో ఎవరూ లేరని చూసి ఫ్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందారు. శుక్రవారం నాడు ఉదయం బార్య ఫోన్ చేసిన ఎంతకు లిఫ్ట్ చేయక పోవడంతో తన తమ్ముడి ను ఇంటికి పంపించి చూసి రమ్మని చెప్పింది. ఇంటి తలుపులు లోపలి నుంచి గడియ వేసి ఉండడంతో కిటికి లో నుంచి లోపలికి చూస్తే ఫ్యాన్ కు ఉరి వేసుకుని కనిపించారు. దీంతో మహేశ్వరి కి ఫోన్ చేసి చెప్పారు. ఆమె వెంటనే గ్రామం చేరుకుని చుట్టూ ప్రక్కల వారి సహాయంతో తలుపులు బద్దలు కొట్టి ఫ్యాన్ నుంచి అతడినీ వేరు చేసి ఆసుపత్రి కి తరలించారు. కానీ డాక్టర్లు తను అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మహేశ్వరి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వందేమాతరం మనందరికి స్ఫూర్తి మంత్రం



▪ ఎస్ఐ సృజన

**నార్సింగి, నవంబర్ 07 (సిరి న్యూస్) :** వందే మాతర గేయం భారతీయులు అందరికీ స్ఫూర్తి మంత్ర మని ఎస్ఐ బీమరి సృజన అన్నారు. వందే మాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన సామూహిక గేయాలాపన లో ఎస్ఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో వందే మాతరం గేయం భారతీయులను ఏకం చేస్తూ, బ్రిటిష్ వాళ్ళను తరిమి కొట్టడానికి ఆయుధంగా మారిందని అన్నారు. మనం కూడా అదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ, మహనీయుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయుడు రవిచంద్ర మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో వందేమాతరం అంటూ ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని స్పష్టం తెలిపారు. దేశ ఐక్యత కోసం బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం నేటికి స్ఫూర్తి దాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వందే మాతరం నినాదాలు చేశారు. మండల వ్యాప్త ప్రభుత్వ పాఠశాలలో వందేమాతరం గేయాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించగా శేరిపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు వందేమాతరం ఆకారం లో కూర్చుని చేసిన ప్రదర్శన ముఖ్య ఆకర్షణగా నిలిచింది.

# పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తే మట్టెలు అందజేత





**శివంపేట్ నవంబర్ 7( సిరి న్యూస్) :**శివంపేట మండలంలోని పోతులబోగూడ గ్రామంలో కోల్చెల్మ మల్లేష్-సాలమ్మ కుమార్తె శిల్ప వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో శరభయ్యా, పెంట గౌడ్, ప్రశాంత్ గౌడ్, నాగరాజ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రవి, స్వామిగౌడ్, మైసయ్య, బాబు, కుశం, పోచయ్య, శ్రీకాంత్, కృష్ణ, బాలేష్, బాలకృష్ణ, బాల్ నర్సయ్య పాల్గొన్నారు.

# ఆతరం ఈతరం వందేమాతరం

- భారత స్వాతంత్రానికి పురుడు పోసిన గేయం
- వందేమాతరం గేయం@150 ఏండ్లు




**మెదక్ నవంబర్ 7 (సిరిన్యూస్) :** భారత స్వాతంత్ర ఉద్యమంలో భారతీయులందరిని ఏకం చేసిన గేయం వందేమాతరం అని బిజెపి సీనియర్ నాయకులు ఎంఎల్ఎన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మాందాపురం సతీష్ లు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణం లోని న్యూ హై స్కూల్, హవేలీఘన్పూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సామూహిక వందేమాతరం గేయ ఆలాపన గావించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు వందేమాతరగేయం సామూహికంగా విద్యార్థిని విద్యార్థులతో ఆలాపించడం జరిగిందన్నారు. ఈ గేయం రచించిన బంకించంద్ర చటర్జి గారిని, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. స్వాతంత్ర సమరంలో ఎందరో వీరులు అమరులైనారని వారి త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని సూచించారు. వారిని స్మరించుకోవడం జరిగిందన్నారు.వందేమాతర గేయం ప్రతి ఒక్కరికి రావాలని భరత దేశ యువతకి వందే మాతర గేయంలోని అర్థం తెలియాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ జిల్లా నాయకులు లోకేష్, శివ శ్రీనివాస్ సుంకోజు రాజు మధు యువ మోర్చా పట్టణ అధ్యక్షులు బబ్లు బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆకుల రాము పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం





**మెదక్ నవంబర్ 7 (సిరిన్యూస్) :** భగవాన్ శ్రీసత్య సాయి బాబా మందిరం ఆవరణలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం ముందు నూతన ధ్వజస్తంభన ప్రతిష్ట మహోత్సవం మంత్రోచ్ఛావాల మధ్య కన్నుల పండుగగా జరిగింది.గత మూడు రోజులుగా జరుగుతున్నటువంటి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవం, గణపతి హోమం, కలష స్థాపన విఘ్నేశ్వర పారాయణం వివిధ పూజ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ధ్వజస్తంభన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.సత్యసాయి సేవ ట్రస్ట్, భక్తుల సహాయ సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజులుగా నిత్యాన్నదానం, ప్రసాద వితరణ జరిపారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్త బృందం,భక్తులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో నర్సారెడ్డి



**తూప్రాన్ నవంబర్ 7 సిరి న్యూస్) :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా వినాయక నగర్ పలు ప్రాంతాలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రజలకు అందుబాటులోకి వచ్చిన పథకాలు విషయము తెలుపుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పథకాలు పింఛన్లు కొత్త రేషన్ కార్డులు గృహజ్యోతి ఉచిత బస్సు ఇందిరమ్మ ఇండ్లు పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ఎన్నో ఉన్నాయని తెలిపారు..నాయకులు తెలంగాణ యువజన ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి సారిక శ్రీనివాస్ రెడ్డి నాయకులు తూప్రాన్ మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న నాగరాజుగౌడ్ శ్రీశైలం యాదవ్ వేమారెడ్డి నరసింహ గౌడ్ విట్టల్ రెడ్డి మల్లేష్ అనిల్ కృష్ణ వఅజయ్ బాలకృష్ణ



వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యం లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రమైన కొల్చారంలో కస్తూరిబా గాంధీ విద్యాలయంలో వందేమాతరం గేమ్ ఘనంగా ఆలపించారు ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ చారి స్థానిక ఎస్సై తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు వందేమాతరం గేయం పశ్చిమబెంగాల్లో పుట్టిందని ఈ గేయం ద్వారా అందరూ మంచి స్ఫూర్తిని పొందారని ఇప్పుడు ఎప్పుడు చిరకాలం వరకు వందేమాతరం గేమ్ అందరి మదిలో ఉండిపోతుందని వక్తలు అన్నారు కస్తూరిబా గురుకుల విద్యాలయంలో విద్యార్థులందరూ కలిసి వందేమాతర గేయాన్ని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. **కొల్చారం (సిరి న్యూస్):**




## ఊరురా వందేమాతారం గీతాలాపన

- **ఘనంగా 150 సంవత్సరాల వేడుకలు**

**చేగుంట నవంబర్ 7 ( సిరి న్యూస్):** వందేమాతర గీతం ఆలపించి వందేమాతర గీతం ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్తయిన సందర్భంగా శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో వందేమాతర గీతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమానికి క ఎస్సైచైతన్య కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం బెంగాలీ రచయిత బకిం చంద్ర చటర్జీ రచించిన ఆనంద్ మట్ నవల నుండి వందేమాతరం గేయాన్ని తీసుకొని స్వాతంత్ర ఉద్యమం లో పాడారన్నారు. ఈ గీతం స్వాతంత్రోద్యమానికి శక్తినిచ్చిన గీతం అన్నారు. జాతిని స్వాతంత్ర ఉద్యమం వైపు ఉత్తేజపరిచిన గీతం అన్నారు. స్వతంత్ర సమరయోధులు జైలు లలో కూడా వందేమాతర గీతం ఆలపించి ఉత్తేజం పొందారన్నారు అలాంటి గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాడవాడల వందేమాతర గీతం ఆలాపించేలా ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నాటి స్వతంత్ర సమరయోధులకు స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు బృందం, పోలీస్ సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .



## అత్యవసరాల్లో స్కౌట్స్, గైడ్స్ కీలకం

- **జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్**



**మెదక్ నవంబర్07 (సిరిన్యూస్):**అత్యవసర పరిస్థితులలో స్కౌట్స్, గైడ్స్ పాత్ర చాలా కీలకమని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.జాతీయ స్కౌట్స్, గైడ్స్ ఫౌండేషన్ డే సందర్భంగా శుక్రవారం మెదక్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు.ఈ ర్యాలీ కొత్త బస్టాండ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ..ఘన చరిత్ర కలిగిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వారసత్వాన్ని భావితరాలకు అందించాలన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కోర్సులు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. చిన్నప్పటి నుంచి విద్యార్థులకు సమాజం పట్ల బాధ్యత పెంచడంతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ముందుందన్నారు.ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు స్కౌట్స్ అండ్ గైడ్స్ అందించే సేవలు ఎంతో విలువైనవన్నారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవా గుణం పెంపొందించే ఈ ఉద్యమంలో పిల్లలు చేరేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాధాకిషన్, ఎంజేపీ ఆర్సీఓ.రాజేశం, డీఎస్ఓ రాజిరెడ్డి,ఎంజెపి ప్రిన్సిపల్. సృజన, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఎంపీడీఓను కలిసిన ఎంఈఓ, ఉపాధ్యాయులు



**నార్సింగి, నవంబర్ 07 (సిరి న్యూస్) :** నూతన ఎంపీడీఓ వంగ ప్రీతి ను మండల విద్యాధికారి గంగా బాయి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రవి చందర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ ప్రీతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని, తన పరిధి సమస్య అయితే వెంటనే, పై అధికారుల పరిధిలోని సమస్య ఉంటే వారితో సంప్రదించి సమస్య త్వరగా పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. మండలం లోని పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, దానికి ఉపాధ్యాయుల సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, స్వామి, అశోక్, వాసు, నాగవేందర్, వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై వరిధాన్యం అరబెట్టడం ప్రమాదకరం

- **జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు**




**మెదక్ నవంబర్ 7 (సిరిన్యూస్) :** రైతులు వరి ధాన్యాన్ని రహదారులపై అరబెటడంతో ప్రమాదాలు జరుగుతాయని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్ల పై ధాన్యం ఉండడం తో ఇరుకుగా మారి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతాయాన్నారు. అదేవిధంగా ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, బ్లాక్ పాలిథిన్ కవర్లతో కప్పడం వలన రాత్రి వేళల్లో వాహనదారులు అవి గమనించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే కొన్ని చోట్ల ఈ విధంగా ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.రహదారులపై ధాన్యం అరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు అని అన్నారు. కావున రైతులు గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ ప్రదేశాలు లేదా రహదారులకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.

## వందేమాతరం గీతాలాపనలో పాల్గొన్న బీజేపీ నాయకులు



**పెద్ద శంకరంపేట నవంబర్ 7 (సిరి న్యూస్) :**వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద శంకరంపేట లోని సంస్కార్ విద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వందేమాతరం గీతాలాపనలో పేట మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు సామూహికంగా కలిసి జాతీయ జెండాను చేత పట్టుకొని వందేమాతరం గీతాలాపన చేశారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు. కోణం విట్టల్పేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ. నాయకులు భూషణం సురేష్ అనిల్ సాయి కుమార్ .సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ సీతారామరాజు దేశ్పాండే.. విద్యాలయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## శాంతినికేతన్‌లో వందేమాతర గీతం

# 150 సంవత్సరాల సంబరాలు




**సదాశివపేట. నవంబర్ 7. (సిరి న్యూస్)** : సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో వందేమాతరం రచించి నేటికీ 150వ సంవత్సరముల అవుతున్న శుభ సందర్భంగా విద్యార్థులచే 150 ఆకారం కూర్చోబెట్టి జాతీయ, దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ గీతాన్ని రచించిన బంకిని చంద్ర చటర్జీని స్మరించుకొన్నారు. స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలిపటేల్ అరవింద విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఆంగ్లేయుల చేతిలో నరకయాతన పడుతున్న భారతీయులను ఏకతాటిపై నడిపించినటువంటి వందేమాతర గీతం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారతదేశం గర్వంగా గొప్పగా సంబరాలు జరుపుకుంటుందని, అందులో భాగంగా పాఠశాలలో ఈ వందేమాతర గీతం 150 వ వసంతాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈరోజు మనమంతా ఇంత స్వేచ్ఛగా సంతోషంగా జీవిస్తున్నాం అంటే ఆనాటి ఎందరో వీరుల త్యాగఫలం, స్వతంత్ర ఉద్యమాన్ని ఉప్పెన స్థాయికి తీసుకువెళ్లిన వందేమాతర గీతాన్ని ప్రతిరోజు ఆలపించడం భారతీయులుగా మన బాధ్యత అన్నారు. ప్రతి పౌరుడికి వందేమాతరం రావాల్సిందే ఈ దేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సుప్రియ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### వందే మాతరం 150వ వార్షికోత్సవం

**సదాశివపేట.నవంబర్ 7 (సిరి న్యూస్)** :గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ సదాశివపేట లో వందే మాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థి, విద్యా సిబ్బంది అందరూ కలిసి మాస్ సింగింగ్ రూపంలో వందే మాతరం పాటను ఏకకంఠంతో ఆలపించారు. ఈ కార్యక్రమంలో NSS ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. మురళీ కృష్ణ వందే మాతరం పాట యొక్క చారిత్రక ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. స్వదేశీ ఉద్యమంలో, స్వాతంత్ర్య సమరంలో ఈ పాట లక్షలాది భారతీయులకు దేశభక్తి, ఐక్యత, త్యాగం భావనలను నింపిందని ఆయన పేర్కొన్నారు. వందే మాతరం గేయం ను బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ రచించారని, తర్వాత దానికి సంగీత రూపం అందించబడిందని విద్యార్థులకు వివరించడం జరిగింది.




### వందేమాతరం ఆలాపన



**పటాన్ చెరు నవంబర్, 7 (సిరి న్యూస్)** : మండల పరిధిలో నీ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం ఉదయం 10 గంటలకు వందేమాతరం ఆలపించారు. వందే మాతర గీతం 150 సంవత్సరాల వేడుకలలో భాగంగా ఈ కార్య క్రమాలు చేపట్టారు. మండల పరిధిలోనీ ఎం పీ పీ ఎస్ రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు మహారెడ్డి విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహికంగా వందే మాతరం గీతాన్ని ఆలపించారు. మండల వనరుల కేంద్రం లో ఎం ఈ ఓ నాగేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

### జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 7 (సిరి న్యూస్)** : జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశ సేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. డీఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పులిమామిడి రాజు



**సదాశివపేట. నవంబర్ 7. (సిరి న్యూస్)** : సంగారెడ్డి నియోజక వర్గంలోని సూరారం గ్రామ వాస్తవ్యులు అభి షేక్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన బోయిని పెద్ద లక్ష్మయ్య కుమారుని నరేష్-స్వాతిల వివాహ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు తన అనుచరగళంతో వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చెల్మెడ మాజీ సర్పంచ్ గాడిఖానా విజయ్ భాస్కర్, రాజు, తాలెల్మ రాము, బోయిని శ్రీనివాస్, ఈశ్వరయ్య, లక్ష్మయ్య, యాదయ్య, శేఖర్, మల్లేశం, సురేష్, బండి రాజు, రాగం అనిల్, పరమేష్, సోమ శంకర్, మొదలగు వారు పాల్గొన్నారు.

## మళ్లీ పల్టీకొట్టిన కంకర లారీ

- **మూడు గంటల పాటు ట్రాఫిక్ జామ్**



**పటాన్ చెరు,నవంబర్,7, (సిరి న్యూస్)** : మళ్లీ కంకర లారీ బీభత్సం సృష్టించింది. పటాన్ చెరు జాతీయ రహదారిలో పాత టోల్ గేట్ వద్ద వేగంగా దూసుకొచ్చిన కంకర లారీ అదుపు తప్పి మధ్యలో అడ్డంగా పడిపోయింది. దీంతో పటాన్ చెరు నుంచి హైదరాబాద్ వెళ్ళే రహదారులు రెండు వైపులా దాదాపు 3గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. వెంటనే పటాన్ చెరు ట్రాఫిక్ పోలీసులు మూడు భారీ క్రేన్లు తీసుక వచ్చి అడ్డంగా పడ్డ లారీని తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సంఘటనలో ఇద్దరికీ గాయాలు అయ్యాయని తెలిసింది.

## డీ-జేఏవైఎస్ పథకాల అమలులో బ్యాంకుల పాత్ర



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 7 (సిరి న్యూస్)**: సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు చంద్రశేఖర్ అడిషనల్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన బ్యాంకర్స్ సమావేశానికి మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.బి రామాచారి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నర్సింగ్ రావు, ఇతర బ్యాంకు ప్రతినిధులు హాజరు అయినారు. ఈ సమావేశంలో ముఖ్యంగా వీధి వ్యాపారుల క్షేమం కొరకు రూపొందించబడ్డ పీఎం స్వానిధి, నిస్సహాయ వర్గాల క్షేమం కొరకు రూపొందించబడిన డిజేఏవైఎస్ పథకాల అమలులో బ్యాంకుల పాత్ర గురించి చర్చించడం జరిగింది. పలు మునిసిపాలిటీల లో బ్యాంకు, బ్రాంచిపరంగా ఉన్న సమస్యల గురించి చర్చించడం జరిగింది. వీధి వ్యాపారులకు రుణాల మంజూరు తక్షణమే జరగాలని, సి ఈ జి ఎస్ గ్రూపుల ఖాతాలు తెరవడంలో ఎలాంటి ఇబ్బందులకు గురి చేయ రాదని అడిషనల్ కలెక్టర్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. డిజేఏవైఎస్ కార్యక్రమంలో భాగంగా వి ఓ జీ గ్రూపుల ఏర్పాటు మరియు ఇన్సూరెన్స్ పథకాల అమలులో ఎటువంటి జాప్యం జరగరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డి. ఏం. సి. టి.ఎం.సి లు మరియు సి. ఓ. లు హాజరయ్యారు.

# బాల్య వివాహ నియంత్రణ అవగాహన సదస్సు

- పాల్గొన్న జడ్పీ సీఈఓ ఎల్లయ్య



**నార్సింగి, నవంబర్ 07 (సిరి న్యూస్) :** బాల్య వివాహాల నియంత్రణ కోసం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వంగ ప్రీతి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సు లో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు బాల్య వివాహాల పై అవగాహన కల్పిస్తూ 18 సం నిండిన అమ్మాయిలకు, 21 సం పూర్తి అయిన అబ్బాయిలకు మాత్రమే పెళ్ళిళ్ళు చేయాలని అన్నారు. చిన్న వయస్సు లో పెళ్ళిళ్ళు చేస్తే అనర్థాలు జరుగుతాయని, పెళ్లి, సంసారం, కుటుంబం వంటి వాటికి మానసికంగా సంసిద్ధం కావడానికి, గర్భధారణ కు సరైన వయస్సు 18 సం పైనే అని అన్నారు. చిన్న వయస్సు లో గర్భధారణ జరిగితే తల్లి, బిడ్డ ప్రాణాలకు ముప్పు పొంచి ఉంటుందని, చిన్న వయస్సు లో జీవన విధానాల పై సరైన అవగాహన, మానసిక పరిపక్వత లేక సంసార జీవితంలో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, అందుకు గాను అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్లి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షార్హులు అని, వీరికి రెండు సం. జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, చూసినా వెంటనే ఆ సమాచారాన్ని బాల్య వివాహ నిరోధక అధికారులకు జిల్లా స్థాయిలో అయితే జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్.డి.ఓ. ప్రాజెక్ట్ స్థాయిలో సి.డి.పి.ఓ, మండల స్థాయిలో ఎం.ఆర్.ఓ, సెక్టార్ స్థాయిలో ఐ.సి.డి.యస్ సూపర్ వైజర్, గ్రామ స్థాయిలో పంచాయతి కార్యదర్శులకు లేదా "చైల్డ్ లైన్" 1098, పోలీస్ శాఖ 100 నెంబరు పై అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రేస్ బాయి, వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్, ఎమ్.ఈ.ఓ గంగా బాయి, ఎస్ఐ బీమరి సృజన, ఎంపీఓ సయీద్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత, అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విజన్ సంస్థ ప్రతినిధి కండ్లకోయ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



**వెల్దుర్తి నవంబర్ 07 (సిరి న్యూస్) :** బాల్య వివాహాల నియంత్రణ కోసం వెల్దుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సు లో ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బాల్య వివాహాల పై అవగాహన కల్పిస్తూ 18 సం నిండిన అమ్మాయిలకు, 21 సం పూర్తి అయిన అబ్బాయిలకు మాత్రమే పెళ్ళిళ్ళు చేయాలన్నారు. చిన్న వయస్సు లో పెళ్ళిళ్ళు చేస్తే అనర్థాలు జరుగుతాయని, పెళ్లి, సంసారం, కుటుంబం వంటి వాటికి మానసికంగా సంసిద్ధం కావడానికి, గర్భధారణ కు సరైన వయస్సు 18 సం పైనే అని అన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, అందుకు గాను అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్లి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షార్హులు అని, వీరికి రెండు సం. జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, చూసినా వెంటనే ఆ సమాచారాన్ని బాల్య వివాహ నిరోధక అధికారులకు జిల్లా స్థాయిలో అయితే జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్.డి.ఓ. ప్రాజెక్ట్ స్థాయిలో సి.డి.పి.ఓ, మండల స్థాయిలో ఎం.ఆర్.ఓ, సెక్టార్ స్థాయిలో ఐ.సి.డి.యస్ సూపర్ వైజర్, గ్రామ స్థాయిలో పంచాయతి కార్యదర్శులకు లేదా "చైల్డ్ లైన్" 1098, పోలీస్ శాఖ 100 నెంబరు పై అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఉమాదేవి, వైద్యాధికారి సౌజన్య, ఎంఈఓ సీతారాం,తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదతో గొరిల్లా వేషం

- పట్టణంలో తీవ్రంగా కోతుల సమస్య



**నర్సాపూర్ నవంబర్ 07 (సిరి న్యూస్) :** నర్సాపూర్ పట్టణంలో విపరీతమై కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పిల్లలు పాఠశాలకు వెళ్ళాలంటే ఎప్పుడూ ఏ కోతి వచ్చి దాడి చేస్తాయో అనే భయంతో ఉన్నారు ఎన్నో సార్లు కోతులు దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి మున్సిపాలిటీలో 6, 7వ వార్డులలో విపరీతమైన కోతుల సమస్య ఉంది అని కాలనీ వాసులు నర్సాపూర్ పట్టణ బల్దియా మాజీ ఉపాధ్యక్షులు నయీమోద్దీన్ దృష్టికి తీసుకెళ్లారు సమస్యను పరిష్కరించడానికి ఒక వినూత ప్రయత్నము చేశారు కోతులను తరమడానికి, శుక్రవారం ఒక వ్యక్తికి గొరిల్లా మాస్క్ తో 6, 7 వార్డులలో తిరిగి కోతులను తరిమారు కొన్ని కోతులు పట్టణం నుండి చెరువు వైపుకు పరుగులు తీశాయి, దీంతో సమస్య కొంతవరకు తీరిందని కాలనీ వాసులు నయీం7 ఉద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ శ్రేణులు సత్యం గౌడ్, పంబాల్ల రాంచందర్, మోహిస్, తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

- జగదేవ్పూర్ ప్రయాణప్రాంగణంలో విద్యార్థులతో గీతాలాపన



**గజ్వెల్ నవంబర్ 07 (సిరి న్యూస్)** స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతర గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తి అయినా సందర్భంగా జగదేవపూర్ మండల కేంద్రంలో గల ప్రయాణప్రాంగణంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణా రెడ్డి, ఏ ఎస్సే రమణారెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు మండల పరిధిలోని వివిధ పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని వందేమాతర గీతాన్ని అలాపన చేసారు..

# పాఠశాలలో వందేమాతరం గేయం ఆలాపన



**మనోహరాబాద్, నవంబర్ 7. సిరి న్యూస్) :** వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మండలంలోని గౌతోజి గూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ రేణు కుమార్ అటువపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతర గేయం విద్యార్థుల భవితవ్యానికి ఆదర్శమన్నారు.

# వందేమాతరం సామూహిక గీతాలాపన



**వెల్దుర్తి నవంబర్ 7 , (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా వెల్దుర్తి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు వందేమాతర గీతం గొప్పతనాన్ని తమ ప్రసంగాలతో వివరించారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్వోడి సాంబయ్య వందేమాతర గీతం పూర్తి సారాంశాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం సాంబయ్య ఆధ్వర్యంలో కొనసాగింది. ఇందులో పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.